జీవితం నవ్వింది

శ్రీ అరిపిరాల విశ్వం

నీకు—

జీవితం నన్నుచూచి నవ్వినప్పుడు—నేను చేరుకోవాలిసిన మజిలీ నా మనస్సులో మాత్రమే కన్పించినప్పుడు—బహుశా నేను నీకు జ్ఞాపకంగానైనా, మనసులో మిగలలేదని నాకు తెలిసినప్పుడు—నాకు అనుభవాలు నేర్పిందొక్కటే. మమ్మల్ని చూసి నవ్వెయ్యమని.

అప్పటికీ, ఇప్పటికీ నాలో వచ్చిన మార్పొక్కటే. కొడిగట్టని దీపంలాంటి బ్రతుకు నాకు చెప్పింది జీవితం బ్రదకటానికని. బ్రతుకులో రుచి పుట్టించుకో అని.

నీకు బ్రతుకంటే తెలీదు. బ్రతకటనే తెలుసు. నాకు బ్రతుకంటే వెయ్యి రకాల అర్థాలు తెలుసు. పోతే బ్రతకటమే తెలీదు. అందుకే నాకు బ్రతుకులో మిగిలింది విషాదం. మరి నీకో ఉన్నది కాస్తయినా ఆనందమే.

నీకు మనస్సెలా ఉంటుందో తెలీదు. మరి నేను గంటల తరబడి మనస్సును గురించి ఉపన్యసిస్తున్నప్పుడు—చట్టున నవ్వేసి నీవన్న మాటలు ఎప్పటికీ దాచుకొంటాను. 'అనుభవంకంటె వేదాంతం నాకు లేదు. దాన్నిగూర్చి చెప్పేస్తే అది సిద్ధాంతమై కూర్చుంటుంది. సిద్ధాంతం నాకొద్దు' అన్నావు.

వికారాబాద్ ఆస్పత్రిలో—అర్ధరాత్రి — కిటికీప్రక్కన దూరంగా తలవిరబోసుకున్న చెట్లనీడలు—మీదబడుతున్న మృత్యు దేవతలా భయపెట్టినప్పుడు—మంచంకింద దాక్కొంటూ గుండెను తినేసే క్షయ వ్యాధికైనా భయపడలేదుగాని, ఏమిటో యీ చెట్లనీడలు పిచ్చిగా నన్ను మింగేస్తాయేమోనని భయమేస్తోందన్నప్పుడు—నీవు నన్ను లేపి మంచంపై పడుకోబెట్టి గుండెను తినేసే క్షయవ్యాధికన్నా మనసును తినేసే భయవ్యాధి మరీ ఘోరం. మనసునుగూర్చి ఉపన్యాసాలిచ్చే నీకీ మాత్రం తెలీదా?' అని మందలించావు.

ఆరేళ్ళ తర్వాత యివ్వేళ ఆల్మోరా కొండల్లోకి ఒంటరిగావస్తూ—అందరికి తుదిసారి ఉత్తరాలు వ్రాశాను. నీకు మాత్రమే రాయలేకపోయాను. చచ్చిపోదామని ఎందుకనుకొన్నానో ఇప్పుడు చెప్పమంటే నాచేతకాదు. ఆల్మోరా కొండల్లో అంతమవుదామనే యింతదూరం వచ్చాను. మనస్సులో ఎందుకనిపించిందో చెప్పలేను—నా ఆఖరిప్రయాణం రాత్రితో మొదలు కావాలని. ఇవ్వేళకిది ముప్పైనాలుగోసారి—మనస్సును మోసపుచ్చి—మనస్తత్వాన్ని మథించాననుకున్న నేను కొండకొమ్మునుంచి క్రిందికి దూకాలని వ్యర్థప్రయత్నం చెయ్యటం. ప్రతిసారీ దూరంగా అస్తమించే సూర్యుడు చివరికి కన్పించకుండా పోయినప్పుడు, భూదేవిగుండెలో గడ్డకట్టిన దుఃఖంలా యీ మంచు నాకు కన్పిస్తుంది. మరి నేనుపోతే దుఃఖించేవాళ్లెవరూ లేరని నాకు నేను ధైర్యం చెప్పుకోలేక—నా చివరి ప్రయాణం యిన్నాళ్ళాగింది.

చావటానికీ, బ్రతకటానికీ మధ్య నీవన్నట్లు ఉన్నదూరం బహుకొద్దే. కొండకొమ్మున బండమీదికెక్కి, క్రింద లోతైన లోయలోకిచూస్తూ, రాబోయే క్షణంనుంచి నేనికఉండనుకాబోలు వనుకుంటూ ఏమైనా యిక మటుకు యీ క్షణమే బ్రతుక్కు ఆఖరిది అని నిర్ధారణచేసిన నన్నుచూసి ముందుగా నవ్వింది మా గుర్రం, పెద్ద సకిలింపుతో. ఈఆల్మోరా కొండకోనల్లో వాహ్యాళికి పోయేందుకు సుఖమైన వాహనం యిదొక్కటే! వెనక్కి తిరిగి చూద్దునుగదా అమాంతం కళ్లెం వదుల్చుకొన్న గుర్రం శివమెత్తి నా వైపే వస్తోంది పరుగెత్తుకుంటూ. బండమీదినుంచి దిగి బండకింద ఒదిగి దాక్కున్నాను భయంతో. గుర్రం రానూ వచ్చింది. మళ్ళీ పోనూ పోయింది. అన్నింటికీ అంపకొలు పలికేసిన నేను గుర్రండెక్కలక్రింద నలిగిపోతేనేం? లేదా నా అంత నేనే భయంతో లోయలోకి పడిపోతే కాగలకార్యం గంధర్వులే తీర్చగలరన్నట్లు కాకపోయేదా? బండకింద దాక్కోటానికీ, ఒకవేళ లోయలోకి అమాంతం పడ్డట్టైనా చెప్పుకొనే కారణం ఒక్కటే భయం! అని. చూశావ్? భయపడ్డానన్నమాట చెడ్డ నిజం. లోయలోకి పడదామనుకున్న నేను భయపడ్డవాణ్ణయి బండకింద దాక్కోటంఅనే అనుభవంలోనే గొప్ప రహస్యం లేదూ? నిజంగా చనిపోదామనుకుంటే భయంతో లోయలోకి పడవలసిన నేను, బండకింద తలదాచుకోవటం దేనికీ?

ఆవేశం నన్ను చచ్చిపొమ్మంది. దానివెనుక దాక్కున్న మనస్సు ఎందుకు పోయేవు? అని ఉంటే అని ఉండొచ్చు. ఆవేశంచేత నరాలు వయొలిన్‌తీగల్లా మ్రోగి సాగుతున్న చప్పుడులో మనసుచెప్పిన మాట మాటుమణిగింది.

ఒక్కోసారి మనిషిచేసే ప్రతిపనికీ వెనుక వెతికితే, కారణం ఒక్కటే అయికూర్చుంటుంది. లోయలోకి దూకలేకపోవటనికి, లేదా బండకింద దాక్కోటానికీ మధ్య కారణం ఒక్కటే. అదే భయం! భయం అనేది అవతలేమిటో? తెలుసుకోలేని మనిషి దాచుకొనే కారణం, లేదా సాకు. కొండకొమ్ముకెక్కిన నన్ను జూచి కొంతమంది అనకపోరు, 'ఎంత భయంలేదో!' అని, మరి నాలో భయం ఉందో లేదో తెలుసుకోకుండానే అవతలవాళ్ళు చేసేసిన నిర్ణయాలు ఎంత నిజాలో నాకు తెలిసినట్లు మరింకోరి కెలా సాధ్యం? ఆవేశం చేసిన నిర్ణయం,

మనస్సు ఒప్పుకున్నట్లుగా నాకు నేనే అనుకుంటే మధ్యలో 'భయం' అంటూ ఒక తగలాటం ఏమిటీ?

బ్రతకటంలోగల భయం చచ్చిపొమ్మంది. చచ్చిపోవటంలోగల భయం బండకింద దాక్కొమ్మంది. ఈరెండూ చేస్తున్న (లేదా చేద్దామనుకున్న) మనిషి ఖర్చులో పడదామనుకున్నా పరిస్థితులఖాతా తిరిగి ఖర్చులోంచి జమలోపడి కూర్చుంది. ఆపడ్డ జమ (శ్రమ అనుకో!) జీవితానికి బ్రాటోవర్లైంది.

అసలు చావటం ఎందుకు? చావటానికి ఆల్మోరా కొండలు తప్ప మరోచోటు దొరక్కపోయిందా? అని నీవు ప్రశ్నించగలవు. ఆల్మోరాకొండలదాకా వచ్చింతర్వాత యీ దుర్బుద్ధి పుట్టిందంటే—నీవు నమ్ముతావా? ఈ రకం ఆత్మహత్యలకి కారణాలు రెండే. ఎక్కువగా ప్రేమించటం. ఎక్కువగా బాధపడటం. అయితే నన్నీ శ్రేణిలోకి లాగవద్దు. నాకీ ప్రాణాంతప్రణాళిక వేసుకొనేందుకు ముందేర్పడ్డ పరిస్థితులు నీకు చెప్తే—నా బాధ తీరుతుంది. (నీ వప్పుడైనా క్షమించనని తెలుసనుకో!) నీవు వెంటనే నన్ను ఒక్క ప్రశ్నతోనే ఉరితీయగలవు. వికారాబాద్ ఆస్పత్రిలో విన్ను మింగే జబ్బుతో పీడింపబడేటప్పుడు బ్రతుకుమీద ఆశలు రాశులు పోసికొన్న నీవేనా యివ్వాళ దాన్ని చేజేతులా ఆఖరు చేదామని భ్రమించింది? నీకు మనస్సుందేమోగాని గుండె లేదులే. అంటావు.

ప్రేమించలేక పోతున్నానే అని చనిపోదామనుకుంటే బండకింద దాక్కోవటం ఎందుకు? అన్ని అడిగేస్తే వెంటనే జవాబు చెప్పలేకపోవచ్చుగాని, నెమ్మదిగా మాత్రం చెబుతాను. —విను.

పంజాగుట్టదగ్గరో చిన్నయింట్లో రెండో వాటాలో చేరటం జరిగి రెణ్నెల్లు గడిచింది. ఒకనాటి సాయంత్రం ఏం జరుగుతుందో తెలీనంత పెద్దగుంపు పోగయింది యింటి ముందు. సంగతివింటే ఎవరో పొగరుపోతువచ్చి ప్రక్కవాటాలో వాళ్ళమ్మాయిని తిడుతున్నాడట. వాలకం చూస్తే తాగే వచ్చాడని జనం అంటోంది. గుంపును తోసుకుంటూ, పోయి చూస్తే అతడికి నెత్తిపై గాయమైంది. పడిఉన్నాడు. తర్వాత. ఎవరు పిల్చుకొచ్చారో తెలీదు పోలీసుల్ని. చూస్తుండగానే వాన్‌లో అతడిని తీసుకుపోవటం జరిగింది.

ఆరాత్రి గదిలో ఏదో ఆలోచిస్తూ కూర్చున్న నన్నెవరో పిల్చినట్లయింది.

'క్షమించాలి. మీ ఆలోచనల్ని పాడుచేసినందుకు' అంటూ వచ్చి నిలబడింది ప్రక్కవాటాలో ఉండేవాళ్ళమ్మాయి.

'ఒక్కొక్కప్పుడు ఆలోచనల్తో పాడయ్యేకంటే, ఆలోచనల్నే పాడుచేయటం మంచిది. అలాంటి స్థితిలో మీరొచ్చారు!' అన్నాను.

'మీరు నాకో సాయం చేసిపెట్తారా?' అంది ఆ అమ్మాయి.

'మీ కీపాటికే నాపైన కొన్ని అభిప్రాయాలేర్పడి ఉండొచ్చు' అంది మళ్ళీ.

'ఆ భయంలేదులెండి. నాపై నాకే ఒక అభిప్రాయం ఇంకా ఏర్పడనప్పుడు ఎదుటివాళ్ళపైన అభిప్రాయాలేర్పరచటం ఎలా?' అన్నా.

'అదేమిటి? బహువింతగా ఉందే?' అంది.

'మనంతట మనం నమ్మలేక, ఎవరన్నా నమ్మిస్తే నమ్మేదానికి వింత అని నా నిర్వచనం' అన్నాను.

'మీరోసారి పోలీసు స్టేషన్‌వరకు నాతో రావాలి' అంది.

'ఏమిటిది ఒకరితోపాటు తోడుగా.....' అన్నా.

'అంటే నేను జైలుకు పోతాననా మీ రనటం. మరి యిదే నన్నమాట మీ అభిప్రాయం. ఇందాక ఎవర్నిగురించీ అభిప్రాయలేర్పర్చుకోనన్నారు!' అంది.

'ఇది నాదిగా భావిస్తున్న మీ అభిప్రాయం. జైలులో వేయించనని ఖచ్చితంగా చెబితే, పోలీస్ స్టేషన్‌కు రావటానికి నాకేమీ అభ్యంతరంలేదు' అన్నా నవ్వుతూ.

'ఈ వీధిలో గిట్టనిమూక ఆయన్ని బాధించారు. త్వరగా రండి. ఆయన్ని విడిపించుకోవాలి' అంది.

సబ్ ఇన్‌స్పెక్టర్ అడిగే ప్రశ్నల కన్నిటికీ ఆ అమ్మాయి జవాబిస్తోంది.

బయటి గుమ్మందగ్గరే నిలబడ్డనా కిలా విన్పిస్తోంది. 'ఆయన మా బంధువు. ఆయన తాగిరాలేదు. తలపైన గాయంపైసారా పులిమారు, ఆవీధిలో నన్ను పరువుగా బ్రతకనివ్వటం యిష్టంలేని మూకలు. ఆయన్ని వదిలెయ్యండి. మీకేదైనా ఫిర్యాదువస్తే ఆయన మా యింటిపై దండువచ్చాడనేగా. ఫిర్యాదు చేయవలసిన నేనే ఆయన నిరపరాధి అని చెప్తున్నా' అంది.

'సరే. ఇప్పుడెలాగో హాస్పిటల్‌లో చేర్చాం కాబట్టి నయం కాగానే వదిలేస్తాం!'' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

మౌనంగా ఆ అమ్మాయి నన్ననుసరించి వస్తోంది. ఇంటికి చేరాం. నేను నా గదితలుపు తెరుస్తుంటే మళ్ళీ ఆ అమ్మాయి వచ్చింది.

'ఏమిటిలా వచ్చారు మళ్ళీ. ప్రశాంతంగాపోయి నిద్రపొండి' అన్నాను.

'నిద్ర పట్టటంలేదు' అంది.

'కళ్ళు' మూసుకుంటే నిద్ర అదే వస్తుంది. నిద్ర రాకపోవటం ఒక జబ్బు' అన్నాను.

'కళ్ళు మూస్తే బొత్తిగా కటికి చీకటి నన్ను తినేస్తానంటోంది. అంతకన్నా, బయటి చీకటే బాగుంది. మధ్యలో దీపాల వెలుగన్నా ఉంది' అంది ఆవులిస్తూ.

'నిద్రపోవటం అంటే మార్పును కోరటం. మార్పు ఒక రకమైన మరపు. మరపు బ్రతికేందుకు మత్తుమందు. దాన్నే మీ రెందుకు వద్దంటున్నారు?' అన్నాను.

'నేను దేన్నీ వద్దనికానీ, కావాలనికానీ చెప్పలేదు. నాకు కావలసింది నా కెప్పుడూ దొరకదని అనుభవం ఇంతవరకూ చెప్పింది.'

'ఇంతకీ అసలు సంగతి మరిచాను. మీ రాయనెవరని అడుగుతారనుకున్నా. కాని అడిగారుకాదు' అంది.

'మీకు కావలసినవాళ్ళు. అంతకన్నా నా కనవసరం' అన్నాను.

'ఆయన నాకేమీకాడు. మా సంగీతం మాష్టరు. ఇద్దరు పిల్లలు. లోకమంతా మా కిద్దరికీ మధ్య చాలా కథలల్లింది. మనిషిపై జాలిపడటం కూడా తప్పే. సంగీత పాఠశాలకు వెళ్ళటం మానేశాను. నిన్ననే ఆయనతో చెప్పేశా మన పెండ్లికి ఏర్పాటు చేయమని. తాళి కట్టించుకొని చనిపోదామని. ఇలా అపవాదుతో చావటం యిష్టంలేదు' అంది.

'అసలింత వూరిబయట ఒక్కళ్ళే ఎందుకుంటున్నారు?' అన్నాను.

'మొన్నటివరకూ మా చెల్లెలూ, దొడ్డమ్మా వాతోనే ఉండేవాళ్ళు. నేను చెడిపోయానని, నన్నొదిలి వెళ్ళిపోయారు' అంది.

'ఇంకెవరూ లేరా? మీ కెలా గడుస్తోంది?' అన్నాను.

'బి. యస్. సి. చదువుతున్నాను ట్యూషన్లు చెబుతూ' అంది.

'మీవాళ్ళు నిన్నుగురించి శ్రద్ధతీసుకోరా?' అన్నాను.

'అన్నయ్యలు, అమ్మనీ, నాన్ననే వదిలేశారు. వాళ్ళిద్దరూ పెద్దతనాన ఉన్న వూళ్ళోనే కాలక్షేపం. దొడ్డమ్మ నన్ను పెంచింది. ఇప్పుడు నన్ను కావాలనుకునేవాళ్ళుగాని, నేను కావాలనుకునేవాళ్ళుగాని లేరు. నెలైంది చదువుకు స్వస్తిచెప్పి. ట్యూషన్లు పోతే నిన్ననే ఓ చిన్న ఉద్యోగం సంపాయించాను' అంది.

'నేను రేపే వెళ్ళిపోతున్నాను' అన్నాను.

'ఎందుకు?' అంది.

'గాలి మార్పుకోసం. బహుశా మళ్ళీ యిటువైపు రావటం పడదేమో? నాకు మీరు చెప్పేదంతా అయిపోయిందనుకుంటా. పోతే నే నెవరికి ఏమీ సలహాలిచ్చేపద్ధతిని అలవాటు చేసుకోలేదు. బ్రతుక్కి ఆనందం ఎలాగా లేదని దాన్ని కాస్తా దుఃఖమయం చేసుకోవద్దని మానేస్తం చెప్పిన మాట. ఆ మాట పట్టించుకొనే యింత దూరం వచ్చాను. ఈ వూరు యింక మొహం మొత్తింది. ఎక్కడైనా త్వరగా వూరు మార్చేయాలి' అన్నాను.

'అయితే వెళ్ళిపోతారన్నమాట' అంటూ వెళ్ళిపోయింది.

* * *

బజారులో ఏవో కొనుక్కొని రిక్షాలోపడి ఇల్లు చేరేసరికి పేట మాటుమణిగింది. ప్రక్కవాటాలో మాత్రం హిందూస్తానీ సంగీతం విన్పిస్తోంది.

'నమస్తే.....సాబ్' అంటూ తలపైన కట్టుతో ఓ పెద్దమనిషి గదిగుమ్మంముందు నిలుచున్నాడు. అయిష్టంగా 'నమస్తే' అన్నాను.

'మా సంగీతం మాష్టారండీ. ఏమిటీ సామానంతా సర్దేస్తున్నారు' అం దా అమ్మాయి.

'తెల్లవారు ఝామున బండికి వెళదామని' అన్నాను.

'లలితా! నేనలాపోయి ఓ రెండు మూడు పాన్లు తెస్తా' నంటూ వెళ్ళాడా పెద్దమనిషి.

నేనేదో పరధ్యానంలో సామాను సర్దుకుంటున్నాను.

'మీ రిప్పు డెలా వెళతారు' అంది.

'చెప్పానుగా' అన్నా.

'అదికాదు' అంది.

'నా విషయంలో కానిదంటూ లేనేలేదు' అన్నాను.

'మరి నా పెళ్ళికి.....ఉండరా.....మీరు?....' అంటూ భోరున ఏడ్చేస్తోంది. ఏడుస్తూనే నా చేతికో కాగితం యిచ్చింది.

'మరి యీయనేనా మీ మాష్టరంటే? నేను ఉండటం, ఉండకపోవటంకన్నా పెళ్ళి జరగటమే ముఖ్యం. ఏమంటావ్?' అన్నాను.

'పెళ్ళికన్నా మీ రుండటమే ముఖ్యం. ఇప్పుడు నన్ను ఎవ్వరూ పలకరించేవాళ్ళు కూడా లేరు. మీరు తప్ప' అంది.

'కాబోయే వధువ్వి నీవు.....' అంటూ ఏదో చెప్పబోతూంటే

'మీరు చెప్పబోయే సారాంశం నాకు తెలుసులెండి. వరుడున్నాడుకదా! అని. నే నాయన్ను పెళ్ళి చేసుకుంటానని చెప్పింది ఆయన్ని ప్రేమించానని కాదు. లోకంలో చాలమంది జీవుల ఆత్మతృప్తికోసం, మంగళసూత్రం కట్టించుకొని, సయనైడ్‌రుచితో వైవాహిక జీవితపు మొదటి క్షణాల్ని ముడివేద్దామని నా సంకల్పం. నా వైపు నెవరుంటారు? నెత్తిమీద రెండక్షంతలు వేసేందుకు మీరు తప్ప. ఓ దిక్కులేని అమ్మాయికోరినా.....పెళ్ళికి ఉండకుండా.....వెళ్ళేంత తొందర పనైతే వెళ్ళండి. కనీసం ఆటైమ్‌కు ఎక్కడున్నా.... ఇవిగో అక్షింతలు....నామీదే వేశానని....నేలమీద పారేయండి. బహుశా నేలతల్లి ఒడిలో నిద్రపోయే నాపాలిటి కవి.....లోకమిచ్చిన సానుభూతి అని దాచుకొంటాను' అంది.

ఆ అమ్మాయి మాటల్లో జీవనసంగీతంలోని జంట స్వరాలకంటె అపస్వరాలపంటే ఎక్కువనిపించింది.

'చావదలచుకొంటే సాక్షులక్కరలేదు. పెండ్లికైతే కావాలికాని. అయినా నీ పెళ్ళికీ, చావుకూ కూడా కారణాలు లేవు. చావదలచుకోవటం, పెండ్లిచేసుకోవటం అన్నవి నీకే సంబంధించిన రెండు పనులనుకో. నాకు సంబంధించినంత వరకూ, నా దృష్టిలో అవి ఒకే ఆవేశం. ఒకే అజ్ఞానం. నీవాలోచించేది నీ కోసమా? లోకం కోసమా? లోకంలో నీవెంత మంచిని చూపినా, అందరూ నిన్ను మెచ్చుకోరు. అది లోకపు తీరు. పోతే నీ చేతిలో ఉందల్లా...నీకు నీవు చెప్పుకోవటం. నూటికి నూరు పాళ్ళు అదే. నీకు నచ్చిందా? నీవు చెప్పేప్రకారం .... నీ పెళ్ళి నీ వనుకొనే చావు.....యీ రెండూ నీవు లోకం కోసమేనా చేసుకోదలచింది? లేక నీ కోసమా? నీ కోసం నీవేమీ ఆలోచించుకునేం

దుకు చోటు మిగలనంతగా నీలో లోకంమీద కసి, మసిలా పూసు కున్నావు. అందుకే నీ బ్రదుకు నీకు, గాని, ఎదుటివాళ్ళకుగాని పనికిరానిదవుతోంది. నేను చెప్పేదాంట్లో నిజముందని నీ కని పిస్తోందా?' అన్నాను.

'నేను మీకు చెప్పలేను' అంది.

'అంటే నామతం నాదేనని అర్థం!' అన్నాను.

'ఏమో....అదంతా నాకు తెలీదు' అంది.

'నన్నిక్కడ కొంతకాలం నీవు ఉండమనటంలోని ప్రయో జనం ఏమిటీ? నీవో పెళ్ళంటూ పేరెట్టి, లోకంమీద కసితో వీరవనితలాగా ప్రాణాలు విడుస్తావు? నీవు చేసే పనిలోని ప్రయోజనం గాలిలో కత్తులుతిప్పటం లాంటిది. పరిణామం నిప్పుతో చెలగాటంలాంటిది. మరి దీనికి నన్ను సాక్షిని కమ్మనా నీ ఆజ్ఞ' అన్నాను.

'ఆజ్ఞకాదు, అభ్యర్థన' అంది.

'అభ్యర్థనైతే నామీదనీకు గౌరవముందన్నమాటే!'అన్నాను.

లలిత మాట్లాడలేదు.

'ఇదిగో మిమ్మల్నేనండీ! నా చేతిలోని యీ గీత చూడండి. దీని ప్రకారం ఆత్మహత్య తప్పదు. అది కూడా పెళ్ళితో ముడిపడే.'

'ఓహో! నీవు ప్రస్తుతం చెప్పేదాన్నిబట్టి నీకు లోకుల మీద కోపం కూడా వట్టిదే. చేతిలో గీతని నిజం చేయాలని నీ కీమధ్య కుతూహలం పెరిగిందన్నమాట! ఇదంతా సాము ద్రికానికి లోకంలో జయస్తంభాలు నాటించే మహత్తర ప్రణాళిక అన్నమాట! బాగుంది. కానీ మరి నేనెందుకూ మధ్యలో గొడవ' అన్నాను.

'మీరు సాముద్రికాన్ని వెక్కిరిస్తున్నారు' అంది కోపంగా.

'నీ సాముద్రికమే నీ బ్రతుకుని వెక్కిరిస్తోంది!' అన్నాను.

'అయితే సాముద్రికం వట్టిదనా?' అంది.

'కాదు. అందులో నీ జ్ఞానం వట్టిదని అంతే. నీవు చని పోదామని అనుకోటానికి నీ అజ్ఞానాన్ని కారణంగా చెప్పక, లేనిపోని మిషతో సాముద్రికాన్ని లాగుతున్నావు. సరే. నేను ఉంటున్నాను. నీ మనస్సు మార్చుకుంటే. అంటే ఏమీలేదు..... ఇందాకటి తీర్మానాలను బుట్టదాఖలు చెయ్యమని' అన్నాను.

చెప్పిన మాటప్రకారం వచ్చాడు సంగీతం మాష్టారు లకడీకాపూల్ దగ్గరకి. అక్కడినుంచి సందులూ గొందులూ త్రిప్పించి ఒక పాడుబడ్డ యింట్లోకి తీసుకువెళ్ళాడు.

'కూర్చోండి' అన్నాడు. ఎవరో పిల్లాణ్ణిపిల్చి రెండు 'చా'లు తెమ్మన్నాడు.

'ఏమీ అనుకోకండి. ఇంట్లో ఎవరూ లేరు' అన్నా డాయన.

'అసలిక్కడదాకా ఎందుకు తెచ్చారు నన్ను' అన్నాను.

'ఓసారి మా యిల్లు చూపిద్దామని' అన్నాడు.

నవ్వాను.

'మీరు నాకెందు కన్యాయం చేస్తున్నారు. లలిత నన్ను పెళ్ళి చేసుకోదట. దానికి మీరే కారణం' అన్నాడు.

'మీకు పిల్లలెందరు?' అన్నాను ముభావంగా.

'ఇద్దరు. నా భార్య జబ్బుమనిషి. వదిలేశాను. అప్పుడే రెండేళ్ళయింది. ఇప్పుడు సంగతివింటే క్షయ అని. చివరి దశల్లో

రవీంద్ర శతజయంత్యుత్సవ పురస్కృతి!

*

సకల సాహితీ జగతిచే

భారత భారతికి హారతులెత్తించిన సత్కృతి!

*

విశ్వకవి విశ్వవిఖ్యాతకృతికి సరసమైన

ఆంధ్రానుకృతి!

గీతాంజలి

సింగరాచార్య - అనువాదం

బెంగాలి మూలగీతాలతో సరిజూసి, తెలుగులో ఆయా గీతాలకు అనువైన ఛందస్సులలో కీర్తన లుగా, గేయాలుగా, గీతాలుగా రూపొందించిన అపూర్వానువాదం!

వివిధ సారస్వత పత్రికలలో వెలువడి రసజ్ఞుల మన్ననలందిన కళాఖండాలు!

మధురకవి శ్రీ అబ్బూరి రామకృష్ణరావుగారి రమణీయ "పరిచయము"తో 'బాపు' భావ బంధుర చిత్రాలతో

కల్యాణీ ప్రచురణలు, వాల్తేరు- వారి మనోహర ప్రచురణ!

వెల: ఆర్ట్ జాకెట్ ప్రతి: రు 3 లు, గ్రంథాలయ సుందర,ప్రతి కమనీయబహుమానప్రతి:రు.5లు

మీ సమీపంలోని పుస్తక విక్రయశాలలో అడగండి! లేదా, ఈ దిగువ చిరునామాకు వ్రాయండి:

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్,

రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

పడ్డట్లు వినికిడి. ఇదే నా అదృష్టం' అన్నాడు ఆవేశా న్నణచు కుంటూ.

'జబ్బంటూ వచ్చిందికనుక వదిలేశారు. రేపు చనిపోతుంది కనుక దుఃఖిస్తారు. ఇవ్వాళో అమ్మాయి మధ్యలో కన్పించింది కనుక పెళ్ళి చేసుకుంటారు. ఆ అమ్మాయి యెందుకోవద్దంది కనుక మానేస్తారు. ఇందులో మీరు చెప్పే ప్రకారం దేనికీ ప్రాముఖ్యం లేదు' అన్నాను బయటికి వచ్చేస్తూ. మాష్టారు దిగాలు పడి చూస్తున్నాడు.

'మీకేదో ఉత్తరం వచ్చిందండీ!' అంది యింటికి రాగానే లలిత. చించి చూచి నిర్ఘాంతపోయాను.

'ఏమిటండీ సంగతి' అంది మౌనంగా కవరు, కాగితం చేతులోపెట్టాను.

'ఏమిటండీ యీ ఎర్ర సిరా పిచ్చి గీతలు' అంది.

'అది మా పాప ఉత్తరం. దాని భాష రంగుల్లోనే ఉంటుంది. జబ్బుగా ఉంది. రమ్మని వాళ్ళమామయ్యని పిలుస్తోంది' అన్నాను.

* * *

'ఏమండీ! పాప మీకోసం కలవరిస్తూ ఉండదా? మరి మీరు వెళ్ళరా?' అంది లలిత మంచంపై మరో ప్రక్కకు మళ్ళుతూ.

'నీ కెందుకూ! నీకు కాస్త నయంకానీ, సీసపుపెంకులు పొడికొట్టి మింగినంత తేలికగా నా నిర్ణయాలు ఉండవు' అన్నాను.

'ఉష్!' అంది వారిస్తూ టెంపరేచర్ చూడటానికి వచ్చిన నర్సు.

సంగీతంమాష్టర్‌పైన కోపమో, లోకంపై ప్రతీకారమో తెలీదు. లలిత ఓ రోజు ఉదయం సీసపు పెంకులు మింగింది. ఇప్పుడే బ్రతికే ఆశ యిచ్చాడు డాక్టర్. నర్సు వెళ్ళిపోయింది.

'నేను బ్రతుకుతానండీ! చావను. మీరు వెళ్ళి పాపనో మాటు చూచిరారూ? నామీద ఒట్టు. పాపిష్ఠిదాన్ని' అని కళ్ళ నీరు పెట్టుకుంది.

మర్నాడు ప్రొద్దున్న పాపను చూడటానికి బయలు దేరక తప్పిందికాదు. 'మళ్ళీ చూస్తానుగదూ. పాపను మీతో తెండి' అంటూ కళ్ళతోనే సాగనంపింది.

'మామా! ఈ స్వెట్టర్ ఎక్కడిదీ? నీకు అల్లిక చేతనవునా?' బలే' అంటూ వెక్కిరించింది పాప. అక్కయ్య పట్టలేని మోదాన్ని చిరునవ్వులో తేల్చివేసింది.

'తమ్మా! నీకోసం పాప తపించిపోతోందిరా! ఇక నీవు వచ్చావు. నాకు వెయ్యిఏనుగుల బలం వచ్చింది?'

నాలుగు రోజులు తగ్గినట్టే తగ్గి మళ్ళీ పాప జబ్బు తిరగబెట్టింది. అక్కయ్యకు మళ్ళీ మూర్ఛలు ప్రారంభించినయ్. పాప అందరికీ వీడ్కోలుపులిచ్చి వెళ్ళిపోతుందని ఎవరనుకున్నారు?

పాపను తేలేని నేను బరువుగుండెతో బండెక్కాను. పాపతోనే ఈ వూరు మళ్ళీ రండనచెప్పిన లలిత మాటలు పదే పదే జ్ఞాపకానికి వస్తున్నయ్. ఎందుకు మళ్ళీ ఆ వూరు? అనిపించింది. అయినా టిక్కట్టుకొని, బండిలోపడ్డతర్వాత వచ్చిన ఆలోచనయొక్క స్వరూపాన్ని ఇలా తెచ్చుకోవటం ఓరకమైన బలహీనత అని నీకు తెలీదా? అని నీవు ప్రశ్న వేస్తావులే? పంజాగుట్ట యింట్లో అవతలివాటా ఇంకా నాకిందే ఉంది. వచ్చీరాగానే సంగీతంమాష్టరు ఎదురైనాడు.

'ఎలా ఉంది లలితకు' అన్నాను.

'అదెప్పుడో రెండు నెలల కిందటి మాట. అయినా చావదలచుకొన్న వాళ్ళని దైవమైనా ఆపలేడని సామెత ఉందిగా? ఆల్మోరా కొండల్లోకో, ఎక్కడికో వెళ్ళి పోతున్నానని వ్రాసి ఒక నెల జీతం తీసుకుని వెళ్ళిపోయింది' అన్నాడు.

'మరి నీవా అమ్మాయిని ప్రేమించావుగా? వెళ్ళలేక పోయావ్? వెతుక్కుంటూ' అన్నాను.

సంగీతం మాష్టర్ ముఖం ముడుచుకుపోయింది.

* * *

తర్వాత కథ అంతా తెలుసుగా. ఇప్పుడు చావంటే భయం పోయింది. అయినా చావాలని లేదు

ఉంటూ.

"——"

ఆల్మోరాకి జవా బిలా వచ్చింది.

'తెలివిలేని ఉద్వేగపరులు' అని.

జీవితం ఎన్నోసార్లు నన్ను చూచి నవ్విందని అవమానపడ్డాను. ఇదే మొదటిసారి నన్ను చూచుకొని, జీవితాన్ని చూచుకొని నవ్వుకోగలగటం.

మనస్సును గురించి ఆలోచించగలిగిన నేను, మనస్సు యొక్క ఆలోచనల్నిగూర్చి మొదటి సారిగా ఆలోచించటం నేర్చుకున్నా.

ఇన్నేళ్లు గడిచిపోయిన జీవితం వ్యర్థమని నేను నవ్వాను. ఇన్నేళ్ళు వ్యర్థంగా నన్ను తినేశావా అన్నట్లు జీవితం నన్నుచూచి నవ్వింది!